keratam.in
www.digital.keratam.in
కెరటం
బుధవారం, 14 డిసెంబర్ 2022
పేజీలు 08

## పందులు బయట తిరగకుండా చూడాలి

- పెంపకందారులు ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసుకోవాలి
- మున్సిపల్ కమీషనర్ జి.రఘు
- చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం



3

### మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో

# ఎమ్మెల్యే ఇంటి పనులా?

- ఇంట్లో పనులను నిర్వహించేందుకు తరలిస్తుండడం సిగ్గు చేటు
- అధికారులు దగ్గరుండి ఈ తతంగం నడిపించడం విడ్డూరం
- ప్రజాప్రతినిధుల అధికార దుర్వినియోగంపై దృష్టి సారించాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో ఎమ్మెల్యే ఇంటి పనులు నిర్వహించేందుకు తరలిస్తుండడం సిగ్గు చేటని, అధికారులు దగ్గరుండి ఈ తతంగం నడిపించడం విడ్డూరంగా ఉందని, ప్రజాప్రతినిధుల అధికార దుర్వినియోగంపై దృష్టి సారించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను స్థానిక ఎమ్మెల్యే వనమా ఇంట్లో పనులను నిర్వహించేందుకు తరలిస్తుండడం సిగ్గు చేటని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. మంగళవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ మాట్లాడుతూ అసలే సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, చాలా వార్డులు చెత్త చెదారం పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో ఉన్న సిబ్బంది శాసనసభ్యుడి సేవలో తరించెందుకు వారి ఇంట్లో పని చేసేందుకు వినియోగించడం, సంబంధిత అధికారులు దగ్గరుండి ఈ తతంగం నడిపించడం పట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలు చెల్లించే పన్నులతో వారికి జీతాలు చెల్లిస్తున్నారని అంతేకాని ఎమ్మెల్యే జేబులో నుంచి ఇవ్వడం లేదని దెప్పి పొడిచారు..జంట పట్టణాల్లో ఇప్పటికే పారిశుధ్యం పడకేసిందని తద్వారా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు..పైగా ఆటోలో తరలిస్తున్న సమయంలో కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధుల అధికార దుర్వినియోగంపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి,చేనిగారపు నిరంజన్ కుమార్,వంగా రవిశంకర్,ఆకుతోట పవన్ కళ్యాణ్,మణిసాయి తదితరులు పాల్గొన్నారు.






## సెక్యూరిటీ గార్డుల సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో చర్చించిన రజాక్

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ కార్యాలయంలో సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డిని టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కలిసి సెక్యూరిటీ గార్డులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై మంగళవారం చర్చించడం జరిగింది. కొత్తగూడెం ఏరియాలో సెక్యూరిటీకి సంబంధించి వివిధ రకాల అంతర్గత భద్రతపై, సమస్యలపై సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్‌తో సుదీర్ఘంగా మాట్లాడడం జరిగింది. వీటన్నిటి పైన సెక్యూరిటీ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రెటరీ సుద్దాల నరసింగం, కే.కుమార్, జనార్దన్ రావు, బాలాజీ, త్రిపాటి చంద్రమో హన్, కుమారస్వామి, బి.పూర్ణచంద్రరావు, మారుతమ్మ, శ్రీనివాస్ జూనియర్ అసిస్టెంట్, ఇన్స్పెక్టర్లు రామసుబ్బారావు రాజయ్య, కృష్ణయ్య, కవి రాజు రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## శభాష్ జ్యోత్స్న..!

- సోషల్ యాక్టివిస్ట్ నేషనల్ అవార్డు అందుకున్న ఉట్లపల్లి సర్పంచ్
- అభినందించిన బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు
- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి శాలువా కప్పి సన్మానించిన ఎంపీ నామ

4



### ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్

# జన్మదిన వేడుకలు



2

## ఘనంగా మీడియా అకాడమీ చైర్మన్

# జన్మదిన వేడుకలు

### కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అనాథ, వృద్ధాశ్రమంలో అన్నదానం

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యూజే (హెచ్-143) రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సారధి అల్లం నారాయణ జన్మదిన వేడుకలను భద్రాద్రి జిల్లా కేంద్రంలో కొత్తగూడెం జర్నలిస్టులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అక్షర సేనాని, జర్నలిస్టుల పక్షపాతి అల్లం నారాయణ నిండునూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అల్లం నారాయణ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీయూడబ్ల్యూజే (హెచ్-143) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి బాబుక్యాంప్ శ్రీజ్యోతి అనాధ, వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలోని వృద్దులకు, అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (హెచ్-143) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న అల్లం నారాయణ సేవలను కొనియాడారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఎనలేని సేవలను అందిస్తున్నామ న్నారు. కోవిడ్ బారిన పడిన జర్నలిస్టులకు, వివిధ కారణాల చేత మృత్యువాతకు గురైన జర్నలిస్టుల కుటుంబాలకు, అనారోగ్యంతో జర్నలిస్టు వృత్తికి దూరమైన విలేకరులకు, ప్రమాదాల్లో తీవ్ర గాయాల పాలైన జర్నలిస్టులకు సుమారు 10 కోట్ల రూపాయల నిధిని కేటాయించిన ఘనత అల్లం నారాయణకు దక్కిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో భారతదేశానికే ఆదర్శంగా తెలంగాణ మీడియా అకాడమీని అల్లం నారాయణ నిలపడం అభినందనీయమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టుల పక్షపాతిగా నిలుస్తూ సుమారు 100 కోట్ల నిధులను కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, ఉపాధ్యక్షులు నరసిం హారావు, సీనియర్ జర్నలిస్ట్ మోటమర్రి రామకృష్ణ, లక్ష్మణ్, మహమ్మద్ షఫీ, టి.కృష్టం రాజు, శివ మూర్తి, చిన్న పత్రికల సంఘ కార్యదర్శి అఫ్జల్ పఠాన్, చింతల చిరంజీవి, కెరటం శ్యామ్, ఈదు నూరి బాలకృష్ణ, కొట్టి నవీన్, తాండ్ర రాజ్ కుమార్, పొలిశెట్టి రాజ శేఖర్ పాల్గొన్నారు.







## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- కమిషనర్‌తో కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిశీలన

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించబోమని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులో కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు 35 వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రఘు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు పెట్రోల్ బంకు నుండి మెయిన్ ఆస్పత్రి వరుకు డ్రైన్ పనులు పర్యేవిక్షించారు. ఈ సందర్బంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. ప్రజలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి, టిపివో ప్రభాకర్, ఏఈ రాము పాల్గొన్నారు.





## జ్యూడిషియల్ స్టాంపుల కొరత సమస్యను వెంటనే పరిష్కరించాలి

**బార్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాదరావు**

**జుడిషియల్ స్టాంపుల కొరత సమస్య పరిష్కారానికై వినతి పత్రం**

శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జ్యుడీషియల్ స్టాంపులు కొరతపై కొత్తగూడెం బార్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు అధ్యక్షతన న్యాయవాదులు కొత్తగూడెం సబ్ రిజిస్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్యాంపుల కొరత వలన న్యాయవాదులు, కక్షిదారులు పడుతున్నటువంటి ఇబ్బందులను సబ్ రిజిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించిన సబ్ రిజిస్టర్ తమ పై అధికారుల దృష్టికి ఇట్టి విషయాన్ని నివేదిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కే శామ్యూల్, తెల్లబోయిన రమేష్, చిన్ని కృష్ణ ఉప్పు అరుణ్, పాతూరి విఠల్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ మోడల్‌తోనే దేశానికి మేలు

- దేశానికి సీఎం కేసీఆర్ నాయకత్వం అవసరం...
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

రేపు ఢిల్లీలో సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ కేంద్ర కార్యాలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మంగళవారం నాడు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో కీలక మలుపుకు ఈరోజు పునాది పడిందని తెలంగాణ వేదికగా భావితవని సమగ్ర సమ్మిళిత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా మొదలైన సీఎం కేసీఆర్‌తో మరో ప్రస్థానం మొదలైందని, అబ్ కి



బార్ కిసాన్ సర్కార్ భారత రాష్ట్ర సమితి నిదానమని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా భారత రాజకీయ యావనికపై కొత్త ధ్రువ తార వెలిసిందని, కొత్త జాతీయ పార్టీ ఏర్పాటయిందని అన్నారు, తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ ఇప్పుడు భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్‌గా మారిందన్నారు. 21 ఏండ్ల అనుభవం 60 లక్షల మంది సుశిక్షితులైన సైనికులు కలిసి భారత దేశ తలరాతను నడుం బిగించారని పేర్కొన్నారు. తెలంగాణను ఏ విధంగానైతే అభివృద్ధి చేసుకున్నామె,




అదేవిధంగా దేశాన్ని బాగు చేసేదందుకు కదులుదామని సీఎం కేసీఆర్ దసరా రోజున పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే అన్నారు. సీఎం కేసీఆర్ ఏకైక లక్ష్యం సంక్షేమ భారతమని, సీఎం కేసీఆర్ ఒక ఒక గొప్ప విజన్ ఉన్న నేత అని, దేశం గర్వించే విధంగా దేశ రాజకీయ వ్యవస్థను మార్చే శక్తి ఒక ముఖ్యమంత్రి కెసిఆర్‌కే ఉందని దేశం ప్రస్తుతం గుణాత్మకమైన మార్పు దిశగా ఎదురుచూస్తుంది అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచింది అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు త్రాగునీరు తాగునీరు అభివృద్ధి రైతు సంక్షేమ కార్యక్రమాలపై దేశవ్యాప్తంగా జరుగుతున్నదని కొనియాడారు. ప్రస్తుతం దేశ రాజకీయాలలో నెలకొన్న పరిస్థితులపై మారుపు రావాలంటే సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లోకి రావాలి, యావత్ జాతిని ఏకం చేసి దేశాన్ని ముందుకు తీసుకువెళ్లే నాయకుడు కావాలి అది సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని అన్నారు, రైతులు రాజు చేయాలని గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు రైతు భీమా నాణ్యమైన ఎరువులు సరఫరా పథకాలను ప్రవేశపెట్టిందన్నారు.

# పందులు బయట తిరగకుండా చూడాలి

- పెంపకందారులు ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసుకోవాలి
- మున్సిపల్ కమీషనర్ జి.రఘు
- చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక సమీక్షా సమావేశం

శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)

పందులు బయట తిరగకుండా చర్యలు తీసుకోవాలని, పెంపకందారులు ప్రత్యేక షెడ్డులు ఏర్పాటు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ జి.రఘు అన్నారు. చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన, కొత్తగూడెం పురపాలక సంఘ పరిధిలోని పందుల



పెంపకందారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సమావేశము నందు మున్సిపల్ కమీషనర్ జి.రఘు మాట్లాడుతూ పట్టణములో పందులు విచ్చలవిడిగా తిరుగాడుట వలన, వీధులు అపరిశుభ్రముగా తయారగుచున్నవని తెలిపారు. ప్రజల ఆరోగ్య మునకు హానికరముగా, వివిధ వ్యాధులు సంభవించే అవకాశము ఉన్నదని పేర్కొన్నారు. పందుల పెంపకందారులు అందరు ప్రత్యామ్నాయ చర్యలు చూసుకోవాలని సూచించినారు. ప్రత్యేకముగా షెడ్డులను ఏర్పాటు చేసుకొని, బయట తిరుగకుండా తగిన చర్యలు చేపట్టవలసినదిగా తెలియజేసినారు. పట్టణములోని పందుల పెంపకదారులు అందరూ పురపాలక సంఘ ఆదేశములను తప్పనిసరిగా పాటించవలసినదిగా లేనిచో చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోబడునని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ యల్.వి సత్యనారాయణ, మున్సిపల్ శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.





## వర్కర్స్ వేతనాలు విడుదల చేయాలి

**మాతాశిశు కేంద్రం ఆర్ఎంఓకి వినతి**

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరంలో గల మాతా శిశు వర్గ కేంద్రంలో పనిచేస్తున్న వర్కర్స్ వేతనాలు విడుదల చేయాలని మాతాశిశు వారికి కేంద్రం ఆర్ఎంఓ నాగేశ్వరరావుకి వినతి పత్రం అందజేశారు. అనంతరం సుమారు ఆస్పటల్ ప్రారంభించి పది నెలలుగా వస్తున్న వార్త ఏజెన్సీ సాయి సెక్యూరిటీ సర్వీస్ పెండింగ్లో ఉన్న వేతనాలు ఆరు నెలలు కాంట్రాక్టర్‌తో మాట్లాడే విజ్ఞప్తి చేశారు. ఈ మధ్యకాలంలో సహారా సెక్యూరిటీ సర్వీస్ ఏజెన్సీ వారికి నూతన టెండర్ వచ్చి రెండు నెలలు గడుస్తున్న వారు వేతనాలు విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్ తో మాట్లాడి వేతనాలు ఇప్పించాలని ఆర్ఎన్ఓ నాగేశ్వరావు కోరారు. ఈనెల 20వ తారీకు వేతనాలు ఇప్పించాలని ఆర్ఎన్ఓ నాగేశ్వరావు లేనియెడల ఈనెల 20వ తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి, కంచర్ల జమ్మలయ్య, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి, భూక్య శ్రీనివాస్, యూనియన్ నాయకులు ఉపేందర్. జానీ. లలిత. ఫర్జానా. భారతి. శ్రీదేవి. అఖిల్ జానీ. తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో ప్రదర్శితమైన కజక్ అవార్డ్ విన్నింగ్ చలనచిత్రం 'ఝౌజురెక్ మిన్ బాలా'!

**హైదరాబాద్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

అవార్డు విజేతగా నిలిచిన కజకిస్తాన్ చలన చిత్రం అయిన 'ఝౌజురెక్ మిన్ బాలా'! తెలంగాణ, ఏపీకి రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ చొరవతో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖల సమక్షంలో ఈ చిత్ర ప్రదర్శన జరిగింది. 'ఝౌజురెక్ మిన్ బాలా' అనగా ధైర్యవంతుల్కైన 1000 మంది బాలురు, హైదరాబాద్ మరియు భారతదేశంతో కజకిస్తాన్ దేశం మధ్య ఉన్న సాంప్రదాయ మరియు సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంగ్ల ఉపశీర్షికల (సబ్ టైటిల్స్)తో సోమాజిగూడలోని పార్క్ హోటల్‌లో ఈ రోజు ప్రదర్శించబడింది. ఉత్తమ విదేశీ–భాష ఆస్కార్ రేసులో కజకిస్తాన్ అధికారిక ఎంట్రీగా ఝౌజురెక్ మిన్ బాలా నిలిచింది. ఇది 18వ శతాబ్దపు ఆరంభంలో జనాధారణ పొందిన ఒక పౌరాణిక యోధుని యొక్క భావోద్వేగంతో నిండిన దేశభక్తి చలన చిత్రం. చలన చిత్రం టైటిల్‌ను "వెయ్యి మంది అబ్బాయిలు" అని అనువదించవచ్చు, ఇది చెంఘిజ్ ఖాన్ నుండి వారసత్వంగా వచ్చిన దయాదాక్షిణ్యాలు లేని మంగోల్ తెగ అయిన జుంగార్ల దురాక్రమణకు వ్యతిరేకంగా పోరాడిన కొన్ని వందల మంది యువ గెరిల్లా యోధుల యొక్క కథ. 1729లో జరిగిన అనీరాకే యుద్ధం ఆక్రమణదారులపై ఖచ్చితమైన విజయంతో కజక్ స్వాతంత్ర్యంలో ఒక మైలురాయి తేదీగా నిలిచింది.

ఈ చలన చిత్ర ప్రదర్శన కార్యక్రమంను పురస్కరించుకుని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్, రాయబార కార్యాలయంలో డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్, దాఖన్ సితినోవ్, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. దాఖన్ మరియు రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్, తెలంగాణ మరియు ఎపికి, గౌరవ కాన్సుల్, డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆహ్వానితులకు స్వాగతం పలికారు మరియు స్క్రీనింగ్‌కు హాజరైన ప్రేక్షకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. చలన చిత్ర ప్రదర్శనకు విద్య, వైద్యం, రియాల్టీ మరియు టూరిజం విభాగాలతో సహా అన్ని రంగాలకు చెందిన ప్రముఖ పౌరులు పాల్గొన్నారు.



# శభాష్ జ్యోత్స్న..!

- సోషల్ యాక్టివిస్ట్ నేషనల్ అవార్డు అందుకున్న ఉట్లపల్లి సర్పంచ్
- అభినందించిన బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఎంపీ నామ నాగేశ్వరరావు
- ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి శాలువా కప్పి సన్మానించిన ఎంపీ నామ





**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ సర్పంచ్ సాధు జ్యోత్స్న చేసిన సోషల్ సర్వీస్ కార్యక్రమాలను గుర్తించి ఢిల్లీలోని భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారు నేషనల్ విరంగన సావిత్రి బాయ్ పూలే నేషనల్ ఫెలోషిప్ అవార్డు 2022 అందించారు. కాగా మంగళవారం నాడు ఢిల్లీలోని ఎంపీ నామ నివాసంలో బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి శాలువా కప్పి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని, తనని గెలిపించిన గ్రామస్తుల కోసం ఒక మహిళా సర్పంచ్‌గా సాధు జ్యోత్స్న చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, వైరా మండల పార్టీ అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, గుళ్లపూడి హరికృష్ణ, నామ సేవా సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, తాళ్లూరి హరీష్ బాబు, రేగళ్ల కృష్ణప్రసాద్, దుద్దుకూరి రాజా, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏఎస్పీ

**శామ్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**



భద్రాచలం పోలీస్ స్టేషన్‌ను భద్రాచలం ఏఎస్పి రోహిత్ రాజు ఐపిఎస్ తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారిగా అధికారులు మరియు సిబ్బంది పనితీరును పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి 5%ూ% అమలులో భాగంగా తగిన సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు, సిబ్బంది సక్రమంగా తమ విధులు నిర్వర్తించేందుకుగాను వారికి స్వెటర్స్‌ను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిబద్ధత, సమయస్ఫూర్తి కలిగి ఉండాలని సూచించారు.ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ ప్రజల మందలను పొందాలని కోరారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే వారితో మర్యాదగా నడుచుకుంటూ వారికి న్యాయం కల్పిస్తామనే భరోసా కలిగించాలని సూచించారు పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించే వారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు మధు ప్రసాద్, శ్రీకాంత్, ట్రాఫిక్ ఎస్సై బీ.వి.ఎన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణలో అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించనున్న డైఫుక్

**హైదరాబాద్, డిసెంబర్13(కెరటం ప్రతినిధి)**

ఆటోమేటెడ్ మెటీరియల్ హ్యాండ్లింగ్ టెక్నాలజీ మరియు సొల్యూషన్స్‌లో ప్రపంచంలోనే ప్రముఖ సరఫరాదారుగా ఉన్న డైఫుక్ కంపెనీ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రంలో నూతన తయారీ కేంద్రాన్ని నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రస్తుతం 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నటువంటి కేంద్రాన్ని 2,00,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ విస్తీర్ణంకు పెంచి నూతన అత్యాధునిక ఫ్యాక్టరీ స్థాపించనున్నది మరియు ఆటోమేటెడ్ స్టోరేజ్ మరియు రిట్రీవల్ సిస్టమ్స్, సార్టింగ్ ట్రాన్స్‌ఫర్ వెహికల్స్, కన్వేయర్లు మరియు సార్టర్స్ వంటి ప్రపంచ స్థాయి ఇంట్రాలాజిస్టిక్స్ పరికరాలు ఉత్పత్తి చేయడానికి ఈ నూతన ఫ్యాక్టరీ ఉద్దేశించబడింది.

మొదటి దశ విస్తరణ కోసం 2 బిలియన్ల రూపాయలు (రూ.200 కోట్లు) ప్రణాళికాబద్ధమైన పెట్టుబడిని పెట్టనున్నది మరియు డైఫుక్ రాబోయే 18 నెలల్లో తన నూతన ఫ్యాక్టరీని ప్రారంభించాలని యోచిస్తున్నది.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, ఎమ్ ఎ %�ం% యూ డి శాఖల మంత్రి శ్రీ కె.టి.రామారావు



మాట్లాడుతూ, ఇది నిజంగా ఒక అద్భుతమైన సందర్భం మరియు ఇలా జరగాలని మేము కోరుకుంటున్నాము. ప్రపంచానికి మరియు ముఖ్యంగా మహమ్మారి తర్వాత మనందరికీ సానుకూల వార్తల అంశం అవసరం. డైఫుక్ తెలంగాణకు వచ్చి రూ. 450 కోట్లతో సరికొత్త ఫ్యాక్టరీని నెలకొల్పడం, ఎనిమిది వందల మందికి పైగా ఉపాధిని కల్పించడం, హర్షణీయం, డైఫుక్ టీం మొత్తానికి నా అభినందనలు. తెలంగాణా మరియు హైదరాబాద్‌ని ఎంచుకోవడం ద్వారా మీరు సరైన ఎంపికనే చేసారని నేను చెప్పగలను. నేను ఇక్కడికి వచ్చేముందు నూతన యూఎస్ కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో సమావేశం అయ్యాను. తయారీ, సేవల గురించి మీరు ఏమనుకుంటున్నారు, ప్రాథమిక రంగం అంటే ఏమిటి, పరిశ్రమల మంత్రిగా మీ మరియు మీ రాష్ట్ర దృక్పథాన్ని నాకు తెలియజేయండి అని ఆమె నన్ను చాలా ఆసక్తికరమైన ప్రశ్న అడిగారు. రాబోయే కొన్ని సంవత్సరాలు మరియు కొన్ని దశాబ్దాలలో ల్యాండ్‌స్కేప్ మారుతుందని మీరు ఎలా చూస్తున్నారు. నేను ఎవరిని కలిసినా, నేను ఎక్కడ కలిసినా, నేను ఏ పారిశ్రామికవేత్త లేదా ఔత్సాహిక పెట్టుబడిదారుని కలుసుకున్నా, వారు భారతదేశంలో తయారీ స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి నూతన ఉత్సాహంతో ఉన్నారు. బల్క్ డ్రగ్స్, ఔషధ సామాగ్రి మరియు సరఫరా గొలుసుకు అంతరాయం ఏర్పడినప్పుడు, చిన్న, సూక్ష్మ, మధ్యస్థ లేదా పెద్ద ప్రతి ఒక్క పారిశ్రామికవేత్త ప్రభావితం అయ్యారని కోవిడ్ అనంతర పరిణామాల ద్వారా ప్రపంచం గ్రహించింది. కాబట్టి ప్రపంచం ఈ మితిమీరి ఆధారపడటం మరియు చైనాపై అధికంగా ఆధారపడటం గురించి ఆలోచించడం ప్రారంభించింది. అతిపెద్ద ప్లేయర్‌లతో, ఫార్చ్యూన్ 500 కంపెనీలతో లేదా చిన్న ప్లేయర్‌తో మాట్లాడిన, అవన్నీ నాకు ఒకటే చెబుతాయి, చైనా ప్లస్ వన్ స్ట్రాటజీ ఉండాలి, మీరు చైనా కోసం చైనాలో తయారు చేయవచ్చు మరియు మిగిలిన వాటి కోసం ప్రపంచం, మనం ఇతర స్థావరాలను చూడటం ప్రారంభించాలి.